**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రసారార్థం/ప్రచురణార్థం :

విజయవాడ,
తేదీ : ఏప్రిల్ 09, 2016.

## రాజధాని నిర్మాణ కార్మికులపట్ల ప్రభుత్వం వివక్ష విడనాడాలి

రాష్ట్ర తాత్కాలిక రాజధాని నిర్మాణంలో పనిచేస్తున్న కార్మికులను మండుతున్న ఎండల్లో సైతం పొద్దస్తమానం పనిచేయించడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది.

రాష్ట్రంలో ఎండ తీవ్రతల రీత్యా మధ్యాహ్నం 12గం॥లనుండి 3గం॥లమధ్య భవన నిర్మాణ కార్మికులను పనిచేయించొద్దని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. కానీ రాష్ట్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణ కార్మికులపట్ల వివక్ష చూపుతుంది. వీరికి ప్రభుత్వ ఆదేశాలు అమలుచేయడంలేదు. రాజధాని నిర్మాణ పనిలో వున్న నిర్మాణ కార్మికుల్ని మండుతున్న ఎండల్లో రోజంతా పనిచేయిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో ఎండల తాకిడికి 45 మంది మృత్యువాత పడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎండల్లో కార్మికులను పనిచేయించొద్దన్న తమ ఆదేశాలను రాజధాని నిర్మాణ కార్మికులకు కూడా వర్తింపచేయాలని సిపియం పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతోంది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి